APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక :73 | పేజీలు : 04 వెల రూ. 2/- | ఆదివారం 10-05-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 73 | PAGES : 04 PRICE : 2 | SUNDAY, 10 MAY 2026

Kurnool Edition | Covering Andhra Pradesh & Telangana |

విలేకరులు కావలెను

స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు

కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు మండల రిపోర్టర్స్ కావలెను.

స్ఫూర్తి పత్రిక Voice of Truth

గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.

ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.

ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.




## ఈ-ఫైళ్ల పరిష్కారంలో అచ్చెన్నాయుడు నెంబర్ వన్

- పాలనలో సాంకేతికతను జోడిస్తున్న ఏపీ ప్రభుత్వం
- ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం
- అచ్చెన్నాయుడి పనితనాన్ని ప్రశంసించిన చంద్రబాబు




## పాలనలో టెక్నాలజీ, మానవీయత రెండూ ముఖ్యం

- ★ పాలనలో ఆ రెండు చాలా ముఖ్యం: కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు
- ★ 7వ జిల్లా కలెక్టర్ల సమావేశం
- ★ ఫైళ్ల క్లియరెన్స్‌ను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం
- ★ అర్జీల పరిష్కారంలో ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్ తెచ్చుకోవాలని సూచన
- ★ 90 రోజుల్లో అన్ని శాఖల కేపీఐలతో డ్యాష్ బోర్డు ఏర్పాటుకు సన్నాహాలు

అమరావతి: "పాలనలో అత్యాధునిక టెక్నాలజీని వినియోగించుకోవడం ఎంత ముఖ్యమో, అదే సమయంలో మానవీయ కోణంతో ఆలోచించి ప్రజలకు సేవలు అందించడం కూడా అంతే ముఖ్యం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కేవలం సాంకేతికతపైనే ఆధారపడి యాంత్రికంగా కాకుండా, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వారి పట్ల కరుణతో స్పందించాలని

## పుదుచ్చేరిలో... ఐదోసారి సీఎం అవుతున్న రంగస్వామి




- పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి ఘన విజయం
- 5 స్థానాలకు పరిమితం అయిన డీఎంకే
- 12 చోట్ల విజయం సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించిన రంగస్వామి పార్టీ




## హైదరాబాద్‌లో ప్రధాని మోదీ పర్యటన.. ఆ ప్రాంతాల్లో డ్రోన్లు ఎగురవేయవద్దు!

- రేపు హైదరాబాద్‌కు రానున్న ప్రధాని మోదీ
- బేగంపేట, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఆంక్షలు
- నేడు అర్ధరాత్రి నుంచి 24 గంటల పాటు అమల్లో ఆంక్షలు
- డ్రోన్లు, పారా గ్లైడర్లను ఎగురవేయడం నిషేధం

ఎల్లుండి (మే 10) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటించనున్నారు. రాష్ట్రంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరగనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. మోదీ పర్యటన నేపథ్యంలో పోలీసులు హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఆంక్షలు విధించారు. బేగంపేట, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో రేపు అర్ధరాత్రి 12 గంటల నుంచి 24 గంటల పాటు డ్రోన్‌లు, పారాగ్లైడర్‌లు, రిమోట్ కంట్రోల్ మైక్రో లైట్ విమానాలు ఎగురవేయడాన్ని నిషేధించారు. ఈ మేరకు మల్కాజ్‌గిరి పోలీసులు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో పౌరులు ఆంక్షలను పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

# కృష్ణా జలాలతో కొడంగల్ భూములు తడవాలి

## వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

- కొడంగల్‌లో వచ్చిన మార్పును ప్రజలు గమనించాలి
- రాష్ట్ర అభివృద్ధి కోసం రోజుకు 18 గంటలు కష్టపడుతున్నా



వికారాబాద్: కొడంగల్ శ్రీవారి ఆలయాన్ని పేదల తిరుపతిగా అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్‌లో పర్యటించిన సీఎం వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గతంలో ఈ ప్రాంత పిల్లలు ఇతర ప్రాంతాలకు చదువుకోసం వెళ్లేవారని ఇప్పుడు మాత్రం ఇతర ప్రాంతాల నుంచి చదువుకోసం ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. కొడంగల్‌లో వచ్చిన మార్పును ప్రజలు గమనించాలని రాష్ట్ర అభివృద్ధి కోసం రోజుకు 18 గంటలు కష్టపడుతున్నానని సీఎం తెలిపారు. కొడంగల్ బిడ్డ తెలంగాణకు సీఎంగా ఉన్నారని తెలిపారు. వికారాబాద్- కృష్ణా రైల్వే పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. పక్కనే కృష్ణానది ప్రవహిస్తున్నా గతంలో తాగు, సాగునీరుకు ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారు. కొడంగల్ నారాయణ పేట భూసేకరణ పనులు పూర్తయ్యాయి. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని త్వరలోనే కృష్ణా జలాలు కొడంగల్‌ని ముద్దాడాలన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ఎన్నో పథకాలు తీసుకొచ్చిందన్నారు. దేశంలో ఉండే గొప్పగొప్ప పరిశ్రమలు రెండేళ్లలో కొడంగల్‌కు వచ్చాయన్నారు. ఈ ప్రాంత నాయకులు రాజకీయాలు పక్కనబెట్టి ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడాలని సీఎం రేవంత్ ఈ సందర్భంగా కోరారు.




## ఎస్‌హెచ్‌జీలకు రూ.26,621 కోట్ల రుణాలు

- మహిళా సంఘాలకు రూ.10 లక్షల వడ్డీ లేని రుణం
- పరిమితి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం
- 2026-27 వార్షిక రుణప్రణాళిక ఆవిష్కరణ




## సీఎం చంద్రబాబు ఆసక్తికర పోస్ట్

- ఏపీకి రానున్న ప్రముఖ బైక్ తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్
- తిరుపతి జిల్లా సత్యవేడులో రూ. 2,200 కోట్ల పెట్టుబడి
- 'రాయలసీమ ఇప్పుడు రాయల్ సీమ' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్
- ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 5,000 మందికి ఉపాధి అవకాశాలు

అమరావతి: ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ మిగతా..2లో

## ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయి.. అడ్డదారులు తొక్కొద్దు: యువతకు కొండా సురేఖ సూచన




- వరంగల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించిన ప్రభుత్వం
- యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దన్న కొండా సురేఖ




## కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రమాణస్వీకారం

- పశ్చిమ బెంగాల్ బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారి ఎన్నికయ్యారు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా కోల్‌కతాలో అధికారికంగా ప్రకటించారు
- భవానీపూర్‌లో మమతా బెనర్జీపై గెలిచిన సువేందుకే సీఎం పీఠం
- ప్రధాని మోదీ హాజరుకానున్నట్లు సమాచారం

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం ప్రారంభమైంది. రాష్ట్ర బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారి ఎన్నికయ్యారు. కోల్‌కతాలో శుక్రవారం జరిగిన బీజేపీ నూతన మిగతా..2లో

## అసెంబ్లీని రద్దు చేసిన గవర్నర్.. మమత ముందున్న మార్గం ఏంటి?..


### రాజ్యాంగం ఏం చెబుతోంది?

- పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని రద్దు చేసిన గవర్నర్ ఆర్.ఎన్. రవి
- సీఎం పదవికి రాజీనామా చేసేందుకు నిరాకరించిన మమతా బెనర్జీ
- అసెంబ్లీ రద్దయితే సీఎం పదవిలో కొనసాగడం రాజ్యాంగ విరుద్ధమన్న నిపుణులు
- ఆపద్ధర్మ సీఎంగానైనా కొనసాగడం గవర్నర్ విచక్షణపైనే ఆధారపడి ఉంటుంది
- ఎన్నికల ఫలితాలపై అభ్యంతరాలుంటే హైకోర్టులో పిటిషన్ వేయడమే మార్గం




అమరావతి: పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసేందుకు మమతా బెనర్జీ మిగతా..2లో

## మూసీ ప్రాజెక్టు.. తొలిదశలో రూ.7,055 కోట్లతో పనులు




- తొలిదశలో చేపట్టే పనులకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ)తో చర్చలు ముగిశాయి
- నిర్మాణాలపై ప్రభావం లేని 5.కి.మీ మేర పనులు ప్రారంభించాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశం
- నిర్మాణాలపై తక్కువ ప్రభావం పడేలా అలైన్‌మెంట్ మార్చాలని మంత్రులు సూచన




## మనం విజయానికి చాలా దగ్గర్లోనే ఉన్నాం..

- 12వ తరగతి విద్యార్థులకు విజయ్ సందేశం
- 12వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు విడుదల

తమిళనాడు: తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, ప్రముఖ నటుడు విజయ్ 12వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలపై స్పందించారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఫెయిలైన వారికి ధైర్యం చెబుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. పట్టుదలతో శ్రమించి విజయాన్ని అందుకున్న తన ప్రియమైన తమ్ముళ్లు, చెల్లెళ్లకు హృదయపూర్వక అభినందనలు అని విజయ్ పేర్కొన్నారు. "ఈ విజయం మీ కఠోర శ్రమకు మిగతా..2లో

# పాలనలో టెక్నాలజీ, మానవీయత రెండూ ముఖ్యం

మొదటి పేజి తరువాయి

అధికారులకు ఆయన హితవు పలికారు. శుక్రవారం జరిగిన 7వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో రెండో రోజు ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పాలనా వ్యవస్థలో వేగం, పారదర్శకతతో పాటు మానవతా విలువలకు పెద్దపీట వేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఫైళ్ల క్లియరెన్స్, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం (పీజీఆర్ఎస్), టెక్నాలజీ వినియోగం వంటి పలు కీలక అంశాలపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు.

### అర్జీల పరిష్కారంలో బ్రాండ్ ఇమేజ్ రావాలి

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో రాష్ట్రం ఒక ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్‌ను సంపాదించుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కొందరు అధికారులు అర్జీలను తీసుకుని కార్లలో పడేస్తున్నారనే ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని, ఇలాంటి అలసత్వం పునరావృతం కావొద్దని గట్టిగా హెచ్చరించారు. "ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలి. కాగితాలు తీసుకుని పక్కన పడేయడం కాదు, సమస్య పరిష్కారమైతేనే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుంది" అని అన్నారు. ఇందుకు అనుగుణంగా 'ప్రజా దర్బార్' వంటి ఒక ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సింగపూర్ తరహాలో ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి కూర్చుని అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించే విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు వివరించారు. దీనిలో భాగంగా, ప్రతి సోమవారం కలెక్టరేట్లలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే మాదిరిగానే, ఇకపై ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో 'ఫీల్డ్ గ్రీవెన్స్ డే' నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్లు 'గుడ్ విల్ మిషన్' గా క్షేత్రస్థాయికి వెళ్లి, ప్రతి నెలా ఒక నియోజకవర్గాన్ని నాలుగు సార్లు సందర్శించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

ఫైళ్ల క్లియరెన్స్‌లో సత్వర స్పందన

ప్రభుత్వ సేవలు ప్రజలకు వేగంగా అందాలంటే ఫైళ్ల క్లియరెన్స్ అత్యంత కీలకమని చంద్రబాబు పేర్కొన్నారు. గత మూడు నెలలతో పోలిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఫైళ్ల క్లియరెన్స్ సగటు సమయం 10 రోజుల నుంచి 2 రోజులకు తగ్గడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పెద్దమొత్తంలో ఫైళ్లు వచ్చినా, సగటున 10 గంటల వ్యవధిలోనే డిస్పోజ్ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు, ఎస్పీలు కొనసాగించాలని, 24 గంటల్లోపు ఇ-ఫైళ్ళ పరిష్కరించేలా శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. పనితీరులో వెనుకబడిన అధికారులు వేగం పెంచుకోవాలని స్పష్టం చేశారు. ఇకపై మాన్యువల్ ఫైళ్లకు స్వస్తి పలికి, జిల్లా స్థాయి నుంచి హెచ్ఓడీల వరకు తప్పనిసరిగా ఇ-ఫైల్స్ మాత్రమే జనరేట్ చేయాలని ఆదేశించారు.

ఆన్‌లైన్ సేవలతో అవినీతికి చెక్

ప్రజలు తమ పనుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని వృధా చేసుకోకూడదని ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వ సేవలను పూర్తిగా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా సమయం ఆదా అవ్వడంతో పాటు, అవినీతికి కూడా అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. 'వాట్సాప్ గవర్నెన్స్ మనమిత్ర' ద్వారా ఇప్పటికే 29 లక్షల మందికి శిక్షణ ఇచ్చామని, డిసెంబరు నాటికి 100 శాతం ప్రభుత్వ సేవలను వాట్సాప్‌లో అందించేలా చూడాలని లక్ష్యం నిర్దేశించారు. స్మార్ట్ ఫోన్లు లేని 34 శాతం కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని, మాన్యువల్ టచ్ పాయింట్ల వద్ద వారికి వాట్సాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. తుపాను, పిడుగుల వంటి ప్రకృతి వైపరీత్యాల హెచ్చరికలను నేరుగా ప్రజల మొబైళ్లకే పంపే వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో భాగంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ శాఖల పనితీరును, రోజువారీ లక్ష్యాలను ఒకే వేదికపై పర్యవేక్షించేందుకు వీలుగా ఒక సమగ్ర డ్యాష్‌బోర్డును రూపొందిస్తున్నామని తెలిపారు. రాబోయే 90 రోజుల్లో ఈ డ్యాష్‌బోర్డును అందుబాటులోకి తెస్తామని సీఎంకు వివరించారు. ఈ సమావేశంలో పలువురు మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

# బెంగాల్ తొలి బీజేపీ సీఎంగా సువేందు అధికారి..

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం ప్రారంభమైంది. రాష్ట్ర బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారి ఎన్నికయ్యారు. కోల్‌కతాలో శుక్రవారం జరిగిన బీజేపీ నూతన ఎమ్మెల్యేల సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర పరిశీలకుడిగా హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్ షా... బెంగాల్ బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారి పేరును అధికారికంగా ప్రకటించారు. ఈ క్రమంలో బెంగాల్ తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు రేపు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చారిత్రాత్మక విజయం సాధించి, 15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు తెరదించిన విషయం తెలిసిందే. మొత్తం 294 స్థానాలకు గాను 207 సీట్లు గెలుచుకొని బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. ఈ నేపథ్యంలో శాసనసభాపక్ష నేత ఎన్నిక కోసం కోల్‌కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ సహ పరిశీలకునిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో సువేందు అధికారి నందిగ్రామ్‌తో పాటు భవానీపూర్ స్థానం నుంచి కూడా గెలుపొందారు. ముఖ్యంగా భవానీపూర్‌లో తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీపై 15 వేలకు పైగా ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించడం ఆయనకు కలిసొచ్చింది. మే 9న కోల్‌కతాలోని ప్రసిద్ధ బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో సువేందు అధికారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యే అవకాశం ఉంది. సువేందు అధికారి ఎన్నికతో రాష్ట్రంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.

# అసెంబ్లీని రద్దు చేసిన గవర్నర్.. మమత ముందున్న మార్గం ఏంటి?..

మొదటి పేజి తరువాయి

మమతా బెనర్జీ నిరాకరించడంతో గవర్నర్ ఆర్.ఎన్. రవి శాసనసభను అధికారికంగా రద్దు చేశారు. రాష్ట్ర అసెంబ్లీ గడువు గురువారం అర్ధరాత్రితో ముగియనున్న నేపథ్యంలో రాజ్‌భవన్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 174(2)(బి) ప్రకారం తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించి, మే 7 నుంచి శాసనసభను రద్దు చేస్తున్నట్లు గవర్నర్ తన ఉత్తర్వులలో స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని మమతా బెనర్జీ ఆరోపిస్తున్న నేపథ్యంలో ఈ రాజకీయ వివాదం న్యాయస్థానాలకు చేరే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

### రాజ్యాంగం ఏం చెబుతోంది?

ప్రస్తుత పరిస్థితులపై రాజ్యాంగ నిపుణులు స్పష్టతనిస్తున్నారు. విధి సెంటర్ ఫర్ లీగల్ పాలసీకి చెందిన స్వప్నిల్ త్రిపాఠి ఎన్డీటీవీకి ఈ విషయంపై వివరణ ఇచ్చారు. ఆర్టికల్ 174(2)(బి) కింద అసెంబ్లీని రద్దు చేసిన తర్వాత మంత్రిమండలికి రాజ్యాంగబద్ధమైన పునాది ఉండదని ఆయన తెలిపారు. "ఇటువంటి పరిస్థితుల్లో కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు తాత్కాలికంగా ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా మాత్రమే కొనసాగే అవకాశం ఉంటుంది. అది కూడా గవర్నర్ కోరితేనే సాధ్యం. ఇది కేవలం రాజ్యాంగ సంప్రదాయం మాత్రమే. కచ్చితమైన నిబంధన కాదు. ఈ పరివర్తన దశను నిర్వహించడంలో గవర్నర్‌కు పూర్తి విచక్షణాధికారం ఉంటుంది" అని ఆయన వివరించారు. మమతా బెనర్జీ రాజీనామాకు నిరాకరించడం వల్ల రాజ్యాంగపరంగా యథాతథ స్థితిలో ఎటువంటి మార్పు ఉండదని ఆయన స్పష్టం చేశారు. తదుపరి దశలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలలో మెజారిటీ ఉన్న నాయకుడిని ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు గవర్నర్ ఆహ్వానించాల్సి ఉంటుంది.

### మమత ముందున్న మార్గాలు

ప్రస్తుతానికి ముఖ్యమంత్రి పదవిలో కొనసాగేందుకు మమతా బెనర్జీకి రాజ్యాంగబద్ధంగా ఎటువంటి ఆస్కారం లేదు. ప్రభుత్వం సమష్టిగా బాధ్యత వహించాల్సిన శాసనసభే ఉనికిలో లేనప్పుడు, సీఎం పదవిలో కొనసాగేందుకు అవకాశం ఉండదు. ఎన్నికైన ఎమ్మెల్యేల మద్దతుతోనే ముఖ్యమంత్రికి ప్రజాస్వామ్యబద్ధమైన అధికారం లభిస్తుంది. అసెంబ్లీ రద్దవడంతో ఆ అధికారం కోల్పోయినట్లే అవుతుంది. ఒకవేళ ఎన్నికల ప్రక్రియ లేదా ఫలితాలపై ఏవైనా అభ్యంతరాలుంటే, ప్రజాప్రాతినిధ్య చట్టం-1951 ప్రకారం 'ఎన్నికల పిటిషన్' ద్వారా సవాలు చేయడమే సరైన మార్గమని నిపుణులు సూచిస్తున్నారు. ఈ పిటిషన్‌ను సంబంధిత హైకోర్టులో దాఖలు చేసి, నిర్దిష్ట నియోజకవర్గంలో చట్ట ఉల్లంఘన జరిగిందని నిరూపించాల్సి ఉంటుంది.

# పుదుచ్చేరిలో... ఐదోసారి సీఎం అవుతున్న రంగస్వామి

పుదుచ్చేరి : పుదుచ్చేరి సీఎం రంగస్వామి చరిత్రపుటల్లోకి ఎక్కబోతున్నారు. కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించడంతో, రంగస్వామి ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు రంగం సిద్ధమైంది. మొత్తం 30 స్థానాలున్న అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు 16 స్థానాలు అవసరం కాగా, ఎన్డీయే కూటమి 18 స్థానాలను (ఏఐఎన్ఆర్సీ-12, బీజేపీ-4, స్వతంత్రులు-2) కైవసం చేసుకుని స్పష్టమైన మెజారిటీని దక్కించుకుంది. రంగస్వామి నేతృత్వంలోని ఏఐఎన్ఆర్సీ 16 స్థానాల్లో పోటీ చేసి 12 చోట్ల విజయం సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించింది. డీఎంకే 5, కాంగ్రెస్ ఒక్క స్థానానికి పరిమితం అయ్యాయి. పుదుచ్చేరి రాజకీయాల్లో అత్యంత సామాన్యుడిగా, మృదుభాషిగా పేరున్న రంగస్వామిని ఎమ్మెల్యేలందరూ తమ శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో, త్వరలోనే ఆయన ఐదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ విజయం రంగస్వామి వ్యక్తిగత ఇమేజ్‌కు నిదర్శనం మాత్రమే కాకుండా, పుదుచ్చేరిలో ఎన్డీయే పట్టును మరింత బలోపేతం చేసింది.

# గంటల్లోనే ఫైళ్లు క్లియర్ కావాలి.. 90 రోజుల్లో అందుబాటులోకి సింగిల్ డ్యాష్‌బోర్డు

అమరావతి: ప్రభుత్వ పాలనలో వేగం, పారదర్శకత పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అమరావతి సచివాలయంలో రెండో రోజు కొనసాగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయన ఫైళ్ల క్లియరెన్స్, టెక్నాలజీ వినియోగంపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత వేగంగా అందాలంటే ఫైళ్ల క్లియరెన్స్‌లో జాప్యం ఉండకూడదని, ప్రతి ఫైల్‌ను 24 గంటల్లోపు పరిష్కరించేలా మంత్రులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఈ-ఫైళ్ల క్లియరెన్స్ సమయం రోజుల నుంచి గంటలకు తగ్గడంపై ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. గత మూడు నెలలతో పోలిస్తే ఫైళ్ల క్లియరెన్స్ సమయం సగటున 10 రోజుల నుంచి రెండు రోజులకు తగ్గిందని ఐటీ కార్యదర్శి వివరించారు. ఈ విషయంలో వేగంగా పనిచేస్తున్న మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలు, కార్యదర్శులను సీఎం అభినందించారు. పెద్దమొత్తంలో ఫైళ్లు వచ్చినా సరాసరి 10 గంటల వ్యవధిలోనే పరిష్కరించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌ను ప్రత్యేకంగా ప్రశంసించారు. అయితే, ఫైళ్ల క్లియరెన్స్‌లో వెనుకబడిన కొందరు కలెక్టర్లు, ఎస్పీలు, జాయింట్ కలెక్టర్లు తమ పనితీరును మెరుగుపరుచుకుని, వేగం పెంచాలని సూచించారు. ఇకపై మండల స్థాయి వరకు మాన్యువల్ ఫైళ్లు లేకుండా, కేవలం ఈ-ఫైల్స్ మాత్రమే జనరేట్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు టెక్నాలజీని విస్తృతంగా వినియోగించాలని సీఎం సూచించారు. ఇప్పటికే 'మనమిత్ర' ద్వారా 29 లక్షల మందికి వాట్సప్ గవర్నెన్స్‌పై శిక్షణ ఇచ్చామని, 90 శాతం సేవలు వాట్సప్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి అన్ని ప్రభుత్వ సేవలను వాట్సప్‌లో అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆన్‌లైన్ సేవల ద్వారా అవినీతి, దుర్వినియోగాన్ని అరికట్టవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వంలోని వివిధ శాఖలకు వేర్వేరు వెబ్‌సైట్లు, డ్యాష్‌బోర్డులు ఉండటం వల్ల సమన్వయం కష్టమవుతోందని, అన్ని శాఖల డేటాను ఇంటిగ్రేట్ చేసి 'డేటా లేక్' కిందకు తీసుకురావాలని సీఎం ఐటీ శాఖకు సూచించారు. దీనిపై స్పందించిన ఐటీ శాఖ మంత్రి లోకేశ్, అన్ని శాఖల పనితీరును తెలిపే కీలక సూచికలతో (ఖ్రా×ం) ఒకే డ్యాష్‌బోర్డును 90 రోజుల్లో అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. దీనివల్ల రోజువారీ లక్ష్యాలను పర్యవేక్షిస్తూ త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవడం సులభమవుతుందని వివరించారు. ఈ సమావేశంలో పలు ఇతర అంశాలపై కూడా సీఎం ఆదేశాలు జారీ చేశారు. తుపానులు, పిడుగుల వంటి ప్రకృతి వైపరీత్యాల హెచ్చరికలను నేరుగా ప్రజల మొబైళ్లకే పంపాలని, తీరప్రాంత జిల్లాల కలెక్టర్లు సీవీడ్ సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. పట్టణాభివృద్ధి సంస్థలు (యూడీఏ), మున్సిపాలిటీలు, సెమీ అర్బన్ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని, వాటిని నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

## ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం వద్దు... రాజ్యాంగబద్ధంగా నడుచుకోండి

తమిళనాడు: తమిళనాడులో కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడి, పాత శాసనసభ కూడా రద్దయిన ప్రస్తుత తరుణంలో ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం చేయడం తగదని ఆయన హితవు పలికారు. ఈ మేరకు స్టాలిన్ ఒక ప్రకటన విడుదల చేశారు. "తమిళనాడు శాసనసభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఎన్నికైన ఎమ్మెల్యేల జాబితాను ఎన్నికల సంఘం అధికారికంగా విడుదల చేసింది. దీనికి తోడు, పాత శాసనసభను రద్దు చేస్తూ గౌరవనీయ గవర్నర్ గారు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు" అని ఆయన గుర్తుచేశారు. "ఈ పరిస్థితుల్లో రాష్ట్ర సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు, ఎన్నికైన ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేసేందుకు కొత్త ప్రభుత్వం ఏర్పడటం అత్యవసరం. ఇది కేవలం కాలం యొక్క ఆవశ్యకత మాత్రమే కాదు, ప్రజాస్వామ్యంలో ఒక ముఖ్యమైన విధి" అని స్టాలిన్ తన ప్రకటనలో పేర్కొన్నారు. అందువల్ల, ప్రభుత్వ ఏర్పాటులో ఎలాంటి ఆలస్యం జరగకుండా, రాజ్యాంగం ప్రకారం కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలను గవర్నర్ వెంటనే తీసుకోవాలని డీఎంకే తరఫున తాను కోరుతున్నట్లు స్టాలిన్ స్పష్టం చేశారు.

## ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయి.. అడ్డదారులు తొక్కొద్దు: యువతకు కొండా సురేఖ సూచన

హైదరాబాద్: వరంగల్‌లోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య చేసిన ప్రసంగాలు నిరుద్యోగులకు దిశానిర్దేశం చేశాయి. యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మత్తుపదార్థాలకు బానిస కావొద్దని కొండా సురేఖ గట్టిగా హెచ్చరించారు. నేటి తరంలో సామాజిక మార్పులు వేగంగా వస్తున్నాయని, యువత నిబద్ధతతో పనిచేస్తూ తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. కేవలం ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయని, అడ్డదారులు తొక్కొద్దని ఆమె హితవు పలికారు. ముఖ్యంగా ఉద్యోగ నియామకాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు. నిరుద్యోగ యువతలో ఉండే మానసిక ఒత్తిడిపై ఎంపీ కడియం కావ్య స్పందించారు. యువత ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని, ప్రతిరోజూ మనలో మనం యుద్ధం చేసుకుంటూ మనల్ని మనం మెరుగుపరుచుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఎన్ని విఫలయత్నాలు ఎదురైనా ఉద్యోగ ప్రయత్నాలను ఆపకూడదని, కష్టపడితేనే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకుంటారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. "మనం తప్పు చేయనంత కాలం ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు" అని మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు నిరుద్యోగుల్లో ధైర్యాన్ని నింపాయి. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ మెగా జాబ్ మేళాకు నిరుద్యోగులు భారీగా హాజరయ్యారు. కలెక్టర్ సత్యశారదదేవి, ఎమ్మెల్యే నాగరాజు మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్న ఈ కార్యక్రమం, వరంగల్ ప్రాంత యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో నిర్వహించారు.

## ఈ-ఫైళ్ల పరిష్కారంలో అచ్చెన్నాయుడు నెంబర్ వన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలనలో సాంకేతికతను జోడించి, ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగాన్ని పెంచడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఈ-ఫైళ్ల పరిష్కారంలో చూపిన చొరవ ఒక సరికొత్త రికార్డుకు దారితీసింది. గతంలో ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌కు సగటున 5 గంటల సమయం పట్టేది. అయితే, మంత్రి అచ్చెన్నాయుడు తన శాఖకు సంబంధించిన ఫైళ్లను అత్యంత వేగంగా పరిశీలించి, ఆ సమయాన్ని 2 గంటల 49 నిమిషాలకు తగ్గించారు. పరిపాలనలో జాప్యాన్ని తగ్గించి, ప్రజలకు త్వరితగతిన సేవలు అందించడమే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్న తీరును కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రభుత్వ యంత్రాంగంలో ఈ-ఫైళ్ల విధానం అమలులోకి రావడం వల్ల ఫైళ్లు ఎక్కడ ఆగిపోయాయో ఎప్పటికప్పుడు పర్యవేక్షించే వీలుంటుంది. అచ్చెన్నాయుడు నాయకత్వంలో వ్యవసాయ శాఖ ఈ సాంకేతికతను సమర్థవంతంగా వాడుకుంటూ ముందంజలో ఉందని అధికారులు చెబుతున్నారు. రోజుల తరబడి పెండింగ్‌లో ఉండే ఫైళ్లు ఇప్పుడు గంటల వ్యవధిలోనే పరిష్కారం కావడం అనేది పాలనలో పారదర్శకతకు నిదర్శనం. ఒక మంత్రి స్థాయిలో ఫైళ్లు ఇంత వేగంగా క్లియర్ అవ్వడం వల్ల కింది స్థాయి అధికారులపై కూడా సానుకూల ప్రభావం పెరుగుతుంది. రైతులకు సంబంధించిన పథకాలు, రాయితీలు లేదా ఇతర అనుమతులు త్వరగా మంజూరు కావడానికి ఈ వేగం ఎంతగానో దోహదపడుతుంది.

## మూసీ ప్రాజెక్టు.. తొలిదశలో రూ.7,055 కోట్లతో పనులు

మూసీ ప్రాజెక్టు పనులను ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభించి 2027 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలి

హైదరాబాద్: మూసీ ప్రాజెక్టుపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. డీపీఆర్ వివరాలను మంత్రులకు అధికారులు అందజేశారు. తొలిదశలో చేపట్టే పనులకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ)తో చర్చలు ముగిశాయని ఉపసంఘానికి తెలిపారు. తొలిదశలో రూ.7,055 కోట్లతో మూసీ ప్రాజెక్టు పనులు జరగనున్నాయి. నిర్మాణాలపై ప్రభావం లేని 5.కి.మీ మేర పనులు ప్రారంభించాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. నిర్మాణాలపై తక్కువ ప్రభావం పడేలా అలైన్‌మెంట్ మార్చాలని మంత్రులు సూచించారు. మూసీ ప్రాజెక్టు పనులను ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభించి 2027 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా చేపట్టాలన్నారు. వర్షాకాలంలో పనులకు ఆటంకం లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మూసీపై రబ్బర్ డ్యామ్ నమూనాలను ఈ సందర్భంగా ఉపసంఘం పరిశీలించింది.

## ఎస్‌హెచ్‌జీలకు రూ.26,621 కోట్ల రుణాలు

హైదరాబాద్: మహిళా సంఘాల వార్షిక రుణ ప్రణాళిక విడుదల అనంతరం మంత్రి సీతక్క మాట్లాడారు. 'ఐదేళ్లలో రాష్ట్రంలోని మహిళా సంఘాలకు బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా రూ.లక్ష కోట్ల రుణ లక్ష్యాన్ని కచ్చితంగా సాధిస్తాం. గత రెండేళ్లలో రూ.40 వేల కోట్ల లక్ష్యానికి గాను రూ.60 వేల కోట్ల రుణాలు ఇచ్చాం. మహిళా సంఘాలకు రుణాలిప్పిస్తూ వడ్డీ వ్యాపారుల దోపిడీని అడ్డుకుంటున్నాం. వడ్డీ లేని రుణ పథకం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం' అని తెలిపారు. రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘా(ఎస్‌హెచ్‌జీ)లకు ఇచ్చే వడ్డీ లేని రుణాల పరిమితిని ప్రభుత్వం రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచింది. ఎస్‌హెచ్‌జీలకు 2026-27 ఆర్థిక సంవత్సరంలో రూ.26,621.47 కోట్ల రుణసాయం అందించాలని నిర్ణయించింది. గత ఆర్థిక సంవత్సరంలో రూ.25,228.89 కోట్ల రుణాలు అందించగా.. ఈ ఏడాది దానికంటే రూ.1,392.58 కోట్లు ఎక్కువ సాయం చేయనుంది. ఈ మేరకు హైదరాబాద్ ప్రజాభవన్‌లో మహిళా సంఘాల 2026-27 వార్షిక రుణ ప్రణాళికను గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిశోర్, కమిషనర్, సెర్ప్ సీఈవో దివ్యాదేవరాజన్ విడుదల చేశారు.

రుణ ప్రణాళిక ముఖ్యాంశాలివి.. రాష్ట్రవ్యాప్తంగా 4.37 లక్షల ఎస్‌హెచ్‌జీలలో 46.68 లక్షల మంది సభ్యులున్నారు. ఈ ఏడాది మార్చి 31 నాటికి మహిళా సంఘాలకు మొత్తం రూ.38,068.43 కోట్ల బకాయిలున్నాయి. మహిళా సంఘాల్లో సభ్యులైన 45.20 లక్షల గృహాలకు రుణసాయం అందింది. రాష్ట్రంలో 4,33,975 సంఘాలకు ఈ ఏడాది రుణసాయం అందిస్తారు. కుటీర పరిశ్రమల కోసం 2,20,000 మందికి చేయూత ఇవ్వనున్నారు. ప్రస్తుతం 1.40% ఉన్న నిరర్థక ఆస్తుల(ఎన్‌పీఏ) శాతం స్థాయి సున్నాకి తగ్గించాలన్నది లక్ష్యం. ప్రతి జిల్లాలో కనీసం ఒకటి చొప్పున రాష్ట్రంలో మొత్తం 50 మండలాల్లో 100% డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత కోసం పైలట్ ప్రాజెక్ట్ చేపట్టనున్నారు. వడ్డీ రాయితీ కింద 2023 డిసెంబరు నుంచి ఇప్పటి వరకు 4,38,556 సంఘాలకు రూ.397.66 కోట్లు విడుదలయ్యాయి. మరణించిన మహిళల కుటుంబసభ్యులకు రూ.46 కోట్లు చెల్లించారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద 2.36 లక్షల సూక్ష్మ పరిశ్రమల స్థాపనకు రూ.4,166.28 కోట్లు అందాయి. క్యాంటీన్లు, ఆర్టీసీ బస్సులు అద్దెకివ్వడం, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మహిళా సంఘాల ఆదాయం ఆర్జిస్తున్నాయి.

# పుతిన్ హత్యకు కుట్ర.. ఎక్కువ కాలం బంకర్లోనే గడుపుతున్న రష్యా అధినేత

రష్యా : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై హత్యాయత్నం జరిగినట్టు వస్తున్న వార్తలు అంతర్జాతీయ స్థాయిలో పెను సంచలనం రేపుతున్నాయి. ముఖ్యంగా ఉక్రెయిన్‌తో యుద్ధం జరుగుతున్న ఈ తరుణంలో, పుతిన్ తన భద్రతను అత్యంత కట్టుదిట్టం చేసుకోవడం గమనార్హం. ఈ ప్రపంచంలోనే అత్యంత కట్టుదిట్టమైన భద్రత కలిగిన నేతలలో పుతిన్ ఒకరు. రష్యా ఫెడరల్ ప్రొటెక్టివ్ సర్వీస్ (ఎఫ్ఎస్ఓ) ఆయనను 24 గంటలూ ఒక కవచంలా కాపాడుతుంది. మాస్కో అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, కొన్ని నెలల క్రితం నోవ్‌గోరోడ్ ప్రాంతంలోని పుతిన్ ప్రైవేట్ నివాసం వద్ద పుతిన్ పై హత్యాయత్నం జరిగింది. అయితే భద్రతా కారణాల రీత్యా ఈ విషయాన్ని బయటకు వెల్లడించలేదు. హత్యాయత్నం నేపథ్యంలో, పుతిన్ భద్రతను భారీగా పెంచారు. ఈ కుట్ర నేపథ్యంలో పుతిన్ తన బహిరంగ పర్యటనలను పూర్తిగా తగ్గించుకున్నారు. యుద్ధ పర్యవేక్షణ కోసం ఆయన ఎక్కువ సమయం అత్యాధునిక సౌకర్యాలున్న భూగర్భ బంకర్లలోనే గడుపుతున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి. పుతిన్ ఉండే ప్రదేశాల్లో మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ ఆధారిత పరికరాలపై పూర్తి నిషేధం విధించారు. ఉక్రెయిన్ డ్రోన్ల ముప్పు నుంచి తప్పించుకోవడానికి మాస్కో నది వెంబడి భారీగా భద్రతా బలగాలను మోహరించారు. రష్యా వర్గాలు ఉక్రెయిన్‌పై ఆరోపణలు చేస్తున్నప్పటికీ, అటు అమెరికా, ఇటు ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ సంస్థలు ఈ వార్తలను తోసిపుచ్చాయి. పుతిన్‌ను నేరుగా లక్ష్యంగా చేసుకోవడం వల్ల కలిగే అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా ఇలాంటి కుట్రలకు తాము పాల్పడలేదని వారు వాదిస్తున్నారు. గతంలో కూడా పుతిన్‌పై కనీసం ఐదు నుంచి ఆరు సార్లు హత్యాయత్నాలు జరిగినట్లు చరిత్ర చెబుతోంది.

# ఏపీ ఈసెట్ ఫలితాలను విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఈసెట్-2026) ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం ఈ ఫలితాలను 'ఎక్స్' వేదికగా అధికారికంగా ప్రకటించారు. ఈ పరీక్షలో మొత్తం 91.72 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ఆయన వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 23న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 32,434 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 29,750 మంది అర్హత సాధించారు. ఈసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులందరికీ మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. పాలిటెక్నిక్, డిప్లొమా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు నేరుగా బీటెక్, బీఈ కోర్సుల ద్వితీయ సంవత్సరంలో చేరేందుకు (లేటరల్ ఎంట్రీ) ఈసెట్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. దీని ద్వారా విద్యార్థులు ఒక విద్యా సంవత్సరాన్ని ఆదా చేసుకునే అవకాశం కలుగుతుంది. ఈసెట్‌లో సాధించిన ర్యాంకు ఆధారంగా రాష్ట్రంలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాల ప్రక్రియ జరుగుతుంది. ఫలితాలు, ర్యాంకు కార్డులను విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ cets.apsche.ap.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీంతో పాటు, విద్యార్థులకు మరింత సౌలభ్యంగా ఉండేందుకు ప్రభుత్వం ఈసారి వాట్సాప్ సేవలను కూడా అందుబాటులోకి తెచ్చింది. తమ ఫోన్‌లోని వాట్సాప్ నుంచి 9552300009 నంబర్‌కు సందేశం పంపి కూడా ర్యాంకు కార్డును సులభంగా పొందవచ్చు. ఫలితాల విడుదల ప్రక్రియ పూర్తవడంతో, త్వరలోనే అడ్మిషన్ల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి విడుదల చేయనుంది. విద్యార్థులు తదుపరి ప్రకటనల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను గమనిస్తూ ఉండాలని అధికారులు సూచించారు.

## ఇష్టమెచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోం..

కరీంనగర్: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇష్టానుసారం మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కార్యాలయంపై బీజేపీ నేతల దాడి నేపథ్యంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేల కార్యాలయంపై దాడి చేయడాన్ని సమర్థించడం లేదని అయితే దాడుల కల్చర్ మాత్రం బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. మితిమీరిన అహంకారంతో వ్యవహరించొద్దనే ఇష్టారీతిన మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. అయితే కౌశిక్ రెడ్డిపై దాడికి నిరసనగా కరీంనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ బంద్ నిర్వహించనుంది. దీనికి బీఆర్ఎస్ కార్యానిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరుకానున్నట్లు తెలిపారు. కాగా అంతకు ముందు హుజురాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి క్యాంపు ఆఫీసుపై దాడికి బీజేపీ శ్రేణులు యత్నించాయి. ఈ నేపథ్యంలో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తీవ్ర ఘర్షణ నెలకొంది. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు బీజేపీ కార్యకర్తలను చెదరగొట్టారు. దానితో పాటు హైదరాబాద్‌లోని కౌశిక్ రెడ్డి క్యాంపు కార్యాలయంపై దాడి జరిగింది. ఆ దాడిలో ఆయన సురక్షితంగా బయటపడగా వాహనం అద్దాలు మాత్రం ధ్వంసం అయ్యాయి. మరోవైపు.. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పైనా బీజేపీ శ్రేణులు దాడి చేశాయి. పాడి కౌశిక్‌రెడ్డి అక్కడ ఉన్నాడనే సమాచారంతో విధ్వంసం సృష్టించాయి. ఈ పరిణామంతో అక్కడి సిబ్బంది భయంతో పరుగులు తీశారు.

కరీంనగర్‌లో పరిస్థితులపై తాజాగా తాజాగా కౌశిక్ రెడ్డి ప్రెస్‌మీట్ నిర్వహించారు. శాంతి భద్రతల విషయంలో సీపీ గౌష్ ఆలంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అదే సమయంలో.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పైనా తీవ్ర పదజాలం ఉపయోగించారు. దీంతో బీజేపీ శ్రేణులు భగ్గుమన్నాయి. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై దాడికి యత్నించాయి.

## ఇది కోవిడ్, ఇన్‌ఫ్లుయెంజా వంటిది కాదు... ఇది వేరే!

ఢిల్లీ: ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్న హంటా వైరస్ వ్యాప్తిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ కీలక స్పష్టతనిచ్చింది. ముఖ్యంగా ఇది కోవిడ్-19 తరహాలో మళ్లీ లాక్‌డౌన్‌లకు దారితీస్తుందా? మాస్కులు ధరించాలా? అనే సందేహాలకు నిపుణులు సమాధానమిచ్చారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఎపిడెమిక్ అండ్ పాండమిక్ మేనేజ్మెంట్ డైరెక్టర్ డాక్టర్ మరియా వాన్ కెర్ఖోవ్ స్పందిస్తూ, హంటా వైరస్ కోవిడ్ లేదా ఇన్‌ఫ్లుయెంజా వంటిది కాదని, దీని వ్యాప్తి విధానం పూర్తిగా భిన్నంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఒక క్రూయిజ్ షిప్‌లో కనిపిస్తున్న ఈ వైరస్ క్లస్టర్, కేవలం పరిమిత పరిధిలో, సన్నిహిత సంబంధాలు ఉన్న వ్యక్తుల మధ్య మాత్రమే వ్యాపిస్తోందని తెలిపారు. గతంలో 2018-19లో అర్జెంటీనాలో వచ్చిన 'ఆండీస్ వైరస్' తరహాలోనే ఇది కూడా ఒక పరిమితమైన వ్యాప్తిగానే ఉంటుందని, ఇది పెద్ద మహమ్మారిగా మారే అవకాశం లేదని ఆమె ధీమా వ్యక్తం చేశారు. హంటా వైరస్‌కు, కోవిడ్-19కు మధ్య ఉన్న అతిపెద్ద వ్యత్యాసం అవి వ్యాపించే విధానం. కోవిడ్-19 గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి చాలా వేగంగా వ్యాపించే శ్వాసకోశ వైరస్. కానీ, హంటా వైరస్ ప్రధానంగా జూనోటిక్ వ్యాధి (జంతువుల నుంచి మనుషులకు వచ్చేది). ఇది ఎలుకల మూత్రం, మల విసర్జితాలు లేదా లాలాజలం ద్వారా మనుషులకు సోకుతుంది. మనుషుల నుంచి మనుషులకు ఈ వైరస్ వ్యాప్తి చెందడం చాలా అరుదు. కేవలం 'ఆండీస్ స్ట్రెయిన్' విషయంలో మాత్రమే సన్నిహిత సంబంధాలు ఉన్నవారి మధ్య వ్యాప్తి కనిపిస్తుంది. కోవిడ్ అంత వేగంగా ఇది వ్యాపించదు కాబట్టి, పెద్ద ఎత్తున మహమ్మారిగా మారే ప్రమాదం తక్కువని నిపుణులు చెబుతున్నారు. వ్యాధి సోకిన వారితో కాంటాక్ట్ ట్రేసింగ్, ఐసోలేషన్ వంటి ప్రజారోగ్య చర్యలు పాటించడం ద్వారా ఈ వైరస్ గొలుసును సులభంగా తెంచవచ్చని డాక్టర్ అబ్దిరహ్మాన్ మహమూద్ పేర్కొన్నారు. హంటా వైరస్ కేసుల వారీగా చూస్తే కోవిడ్ కంటే ఎక్కువ ప్రాణాంతకమైనది అయినప్పటికీ, అది సమర్థవంతంగా వ్యాపించలేదు కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన వివరించారు. ఈ వైరస్ యొక్క ఇంక్యుబేషన్ పీరియడ్ (వైరస్ సోకిన తర్వాత లక్షణాలు బయటపడే సమయం) ఆరు వారాల వరకు ఉండవచ్చని, అందుకే మరికొన్ని కేసులు వచ్చే అవకాశం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అథానమ్ గెబ్రియేసస్ తెలిపారు.

## 'రాయలసీమ ఇక రాయల్ సీమ'.. సీఎం చంద్రబాబు ఆసక్తికర పోస్ట్

అమరావతి: ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ ఏపీలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. తిరుపతి జిల్లాలో సుమారు రూ. 2,200 కోట్ల వ్యయంతో మోటార్‌సైకిళ్ల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశం ఈ ప్రాజెక్టుకు ఆమోదముద్ర వేసింది. ఈ శుభవార్తను సీఎం చంద్రబాబు తనదైన శైలిలో సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. "రాయల్ ఎన్‌ఫీల్డ్ రాయలసీమలోకి దూసుకుపోతోంది! రాయలసీమ ఇప్పుడు రాయల్ సీమ" అనే క్యాప్షన్‌తో ఓ బుల్లెట్ బైక్ ఫొటోను ఆయన పంచుకున్నారు. ఈ ట్వీట్ కొద్దిసేపట్లోనే వైరల్‌గా మారింది. తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలోని వన్నెలూరు, రాళ్ళకుప్పం గ్రామాల్లో ఈ పరిశ్రమ కోసం ప్రభుత్వం 267 ఎకరాల భూమిని కేటాయించింది. రెండు దశల్లో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 5,000 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మొదటి దశను 2029 నాటికి, రెండో దశను 2032 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## ఇండియా కూటమికి గుడ్ బై చెప్పిన డీఎంకే..

తమిళనాడు : తమిళనాడు రాజకీయాల్లో భూకంపం వంటి పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం మొదలైన విభేదాలు, ఇప్పుడు జాతీయ స్థాయిలో డీఎంకే - కాంగ్రెస్ మధ్య దశాబ్దాల కాలం నాటి పొత్తు తెగిపోయేలా చేశాయి. టీవీకే అధినేత విజయ్‌కు కాంగ్రెస్ మద్దతు తెలపడంపై ఆగ్రహంగా ఉన్న డీఎంకే, చివరకు కాంగ్రెస్‌తో బంధాన్ని అధికారికంగా తెంచుకుంది. మారిన రాజకీయ పరిస్థితుల దృష్ట్యా, లోక్‌సభలో తమ పార్టీ సభ్యులకు కాంగ్రెస్ ఎంపీలతో కాకుండా విడిగా సీటింగ్ కేటాయించాలని డీఎంకే ఎంపీ కనిమొళి స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. కాంగ్రెస్‌తో పొత్తు ముగిసినందున, ఇకపై వారితో కలిసి కూర్చోవడం సముచితం కాదని ఆమె స్పష్టం చేశారు. ఈ నిర్ణయం 'ఇండియా' కూటమికి జాతీయ స్థాయిలో పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. రాజకీయ వైరం ఇప్పుడు క్షేత్రస్థాయిలో భౌతిక దాడులకు దారితీసింది. మైలదుత్తురైలో కాంగ్రెస్ కార్యకర్తలపై డీఎంకే మద్దతుదారులు దాడులకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. నిన్నటి వరకు మిత్రపక్షాలుగా ఉన్న ఇరు పార్టీల శ్రేణులు ఇలా వీధుల్లో ఘర్షణకు దిగడం తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అగ్రనాయకత్వం మధ్య మొదలైన విభేదాలు కార్యకర్తల మధ్య శత్రుత్వానికి దారితీయడం ఆందోళన కలిగిస్తోంది. కాంగ్రెస్ దూరం కావడంతో డీఎంకే ఇప్పుడు ఒంటరిగా లేదా కొత్త మిత్రుల కోసం వెతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు, విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్ అండగా నిలవడంతో రాష్ట్రంలో కొత్త పవర్ సెంటర్ ఏర్పడే అవకాశం కనిపిస్తోంది. ఈ పరిణామాలు కేవలం తమిళనాడుకే పరిమితం కాకుండా, రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో కూడా ప్రతిపక్షాల ఐక్యతపై ప్రభావం చూపేలా ఉన్నాయి.

## మనం విజయానికి చాలా దగ్గర్లోనే ఉన్నాం..

"ఈ విజయం మీ కఠోర శ్రమకు దక్కిన గుర్తింపు. ఉన్నత విద్య అనే తదుపరి దశలోకి పూర్తి నమ్మకంతో అడుగు పెట్టండి" అని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. అదే సమయంలో, పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయిన వారు నిరాశ చెందవద్దని ఆయన సూచించారు. "విజయం సాధించలేకపోయిన వారు కుంగిపోవద్దు. మళ్లీ ప్రయత్నించండి. మనం విజయానికి చాలా దగ్గరలోనే ఉన్నామని గుర్తుంచుకోండి" అంటూ వారికి భరోసా ఇచ్చారు. విద్యార్థులందరి భవిష్యత్తు ఉజ్వలంగా ప్రకాశించాలని విజయ్ ఆకాంక్షించారు. "మంచి జరుగుతుంది! విజయం తథ్యం!" అంటూ తనదైన శైలిలో వారికి స్ఫూర్తినిచ్చారు.

## వైభవంగా విశ్వేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ





పామిడి, మే 9 (స్ఫూర్తి పత్రిక)మండలంలోని కాళాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన విశ్వేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ శనివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నవగ్ర హములు, ధ్వజస్థంభ ప్రతిష్ఠ చేపట్టారు. కళన్యాసములు, నేత్రోన్మీలనము, పూర్ణా హుతి, స్వామి వారి అలంకార దర్శనము నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం





పామిడి, మే 9 (స్ఫూర్తి పత్రిక)పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు రఘువీర్ రావు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని మండలంతో పాటు చుట్టుప క్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మంత్రి అనగాని చొరవతో
## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



రేపల్లె, మే 09, (స్ఫూర్తి పత్రిక) రేపల్లె నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రత్యేక చొరవ చూపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ ఎఫ్) ద్వారా మంజూరైన రూ.40 లక్షల విలువైన చెక్కులను 28 మంది లబ్ధిదారులకు మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య సహాయం అందించడం ఎంతో ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు. లబ్ధిదారులు మంత్రి అనగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పంతాని మురళీధర్, విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ జివి నాగేశ్వరరావు, దేవగిరి రవిశంకర్, ధర్మతేజ, స్థానిక నాయకులు, అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు

## ప్రజల కష్టమే
## నా కష్టం సేవే నా లక్ష్యం



ఆస్పరి మే 9 (స్ఫూర్తి పత్రిక) సాయం కోరిన వెంటనే నేను మీకు అండగా ఉంటాను అని హామీ ఇచ్చిన కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తీపాటి నాగరాజు , ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదిస్తున్నారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ సేవా భావంతో ముందుకు సాగుతున్న నాయకుడు బస్తీపాటి నాగరాజు

## రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలో కింగ్స్‌వే అకాడమీకి 6 పతకాలు




రేపల్లె, మే 09, (స్ఫూర్తి పత్రిక): రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలో కింగ్స్ వే అకాడమీ క్రీడాకారులు పథకాలు సాధించారు. ఈనెల 5- 7 తేదీలలో రాజీవ్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఏపీ టైక్వాండో పోటీల్లో రేపల్లె, గుంటూరు కింగ్స్‌వే అకాడమీ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచారు. మొత్తం 2 బంగారు, 1 రజత, 3 కాంస్య పతకాలతో ఆరు పతకాలు సాధించి అకాడమీకి గౌరవం తీసుకొచ్చారు. సబ్ జూనియర్స్ విభాగంలో వేపూరి సోహిత కాంస్య పతకం సాధించింది. జూనియర్స్ విభాగంలో అక్కల సుధా స్వరూప్, కొక్కిలిగడ్డ మోక్ష యజ్ఞ ఇద్దరూ కాంస్య పతకాలు అందుకున్నారు. గుంటూరు శాఖకు చెందిన కొచ్చర్ల జగదీశ్వరి సీనియర్స్ విభాగంలో బంగారు పతకం సాధించింది. చదలవాడ రిషిత ఆనంది జూనియర్స్ విభాగంలో రజత పతకం గెలుచుకుంది. అండర్ 60 సంవత్సరాల మాస్టర్స్ విభాగంలో కింగ్స్‌వే అకాడమీ గ్రాండ్ మాస్టర్ కొక్కిలిగడ్డ జగన్మోహనరావు బంగారు పతకం సాధించారు. ఇక వీరితో పాటు మరో పదిమంది క్రీడాకారులు ఈనెల 15, 16, 17 తేదీలలో గద్వాల్ లో జరగనున్న జాతీయ టైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నారు. ఈ విజయాలపై టైక్వాండో జిల్లా వైస్ ప్రెసిడెంట్ పావులూరి శివశంకర ప్రసాద్, జాయింట్ సెక్రటరీ సిహెచ్ రంగా, కె ప్రసాద్ బాబు తదితరులు క్రీడాకారులను అభినందించారు. అలాగే విజయవాడ, గుంటూరు, రేపల్లె ప్రాంతాలకు చెందిన పలువురు ప్రముఖులు కూడా క్రీడాకారుల ప్రతిభను ప్రశంసించారు.

## మహాయోగి లక్ష్మమ్మవ్వను దర్శించుకున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

ఆస్పరి మే 9(స్ఫూర్తి పత్రిక) కర్నూలు జిల్లా ఆదోనిలోని శ్రీ మహాయోగి లక్ష్మమ్మ అవ్వ 94వ వెండి రథోత్సవం, జాతర సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు లక్ష్మమ్మవ్వ ను దర్శించుకున్నారు..ముందుగా లక్ష్మమ్మవ్వను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఆయన, అనంతరం ఆమె సమాదిని దర్శించుకున్నారు..ఈ సందర్భంగా దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఎంపీ మాట్లాడుతూ లక్ష్మమ్మ అవ్వ ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలన్నారు.. లక్ష్మమ్మవ్వ ఆలయం మరింత అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేస్తానన్న



ఆయన.ఆలయంలో ఇలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని తెలిపారు.అంతకు ముందు దర్శనార్థం ఆలయానికి చేరుకున్న ఎంపీ కి స్థానిక టీడీపీ నేతలు భారీ స్వాగతం పలికారు.ఈ



కార్యక్రమం లో రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు..

## రైతు సంక్షేమానికి శక్తివంతమైన అడుగు
## ముత్తుకూరు గ్రామంలో స్ప్రేయర్ పంపుల పంపిణీ



ఆస్పరి మే 9 (స్ఫూర్తి పత్రిక) ఆస్పరి మండలం ముత్తుకూరు గ్రామంలో రైతుల అభివృద్ధి మరియు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అగ్రికల్చరల్ స్ప్రేయింగ్ పంపుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి , వైకుంఠం ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ గన్ పంపుల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఆస్పరి మండలం సింగిల్ విండో డైరెక్టర్ మల్లికార్జున నాయకత్వంలో, చిట్యాల అక్షిత ఫౌండేషన్ సహకారంతో రైతులకు స్ప్రేయర్ పంపులు అందజేయబడినవి. ఈ పరికరాలు పంటల సంరక్షణలో, మందుల పిచికారీలో రైతులకు ఎంతో ఉపయోగపడతాయని, వ్యవసాయ ఖర్చులను తగ్గించడంలో దోహదపడతాయని నాయకులు తెలిపారు. రైతులు ఈ సహాయంపై ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షుడు శివారెడ్డి,బూత్ కన్వీనర్లు ఉప్పర మద్దిలేటి, వాల్మీకి వీరనాయుడు, జనసేన మోహన్,కో-కన్వీనర్లు జయరాముడు,లాలూ స్వామి,వార్డ్ మెంబర్ విజయ్,బోయ సుంకన్న,రాఘవరెడ్డి,ఉప్పర మల్లి,బోయ వీరేంద్ర,ఉప్పర విష్ణు, షేక్షావలి, మంగ్లి శ్రీను,ఉప్పర నల్లన్న గ్రామ రైతులు, టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు తర్ధితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైతు బలం దేశ బలం రైతు సంక్షేమమే మా లక్ష్యం అభివృద్ధి వైపు ముత్తుకూరు గ్రామం ముందంజ!



## ముత్తుకూరులో నీటి సమస్యకు
## వెంటనే పరిష్కారం ప్రజలకు ఊరట

ఆస్పరి మే 9 (స్ఫూర్తి పత్రిక)ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి మరియు రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వైకుంఠం ప్రసాద్ అన్న ఆదేశాల మేరకు, ముత్తుకూరు గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యపై ఆస్పరి మండలం సింగిల్ విండో డైరెక్టర్ ముత్తుకూరు మల్లికార్జున వెంటనే స్పందించి బోరును రిపేర్ చేపించారు. వేసవికాలంలో ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు వేగవంతం చేశారు.

ఈ చర్యపై గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రజా సమస్యలపై ఇలాంటి తక్షణ స్పందన అభినందనీయం అని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే వైకుంఠం జ్యోతి గారి బాధ్యతతాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారమే మా లక్ష్యం

## ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్ లో డాక్టరేట్ ప్రధానం



అనంతపురం ప్రతినిధి మే 09 (స్ఫూర్తి పత్రిక) స్థానిక బాలాజీ ఎలిమెంటరీ టీచర్ ఎడ్యుకేషన్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న కె.వీర ప్రకాష్ కి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం యూనివర్సిటీ, ఇండోర్ వారు ఎడ్యుకేషన్ సబ్జెక్టులో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ( పీహెచ్ డీ) డిగ్రీ ప్రధానం చేశారు. కె.వీర ప్రకాష్ ఎక్స్పరిమెంట్ ది డిజైన్ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ అప్రోచెస్ అండ్ స్టాండర్డ్స్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీస్ ఫర్ స్కేల్ అండ్ వెరైటీ యాజ్ కాంట్రాడిక్ట్ టు ఏ సింగిల్ ఈ- లర్నింగ్ సిస్టం అనే అంశం మీద సమర్పించిన థీసిస్ కి యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. అనంతరం కె.వీర ప్రకాష్ మాట్లాడుతూ.. ఏ ప్యాశీడమిక్ సమయంలోనైనా విద్యార్థులు ఉపయోగించుకోవడానికి ఈ-లెర్నింగ్ సాఫ్ట్ వెర్ టెక్నాలజీ సిస్టం ఉపయోగపడుతుందని తెలియజేశారు. అలాగే తాను ప్రతిపాదించిన ఈ -లెర్నింగ్ సాఫ్ట్ వెర్ సిస్టం విద్యార్థుల అభ్యున్నతి పై ప్రభావం చూపుతుంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా కె.వీర ప్రకాష్ కి శ్రీ బాలాజీ విద్యా సంస్థల, చైర్మన్ డా. పల్లె కిషోర్, కరస్పాండెంట్ డా. పల్లె రఘునాథ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, స్పెషల్ ఆఫీసర్, డా. టీ.శ్రీనివాసులు రెడ్డి, యాజమాన్య ప్రతినిధి, కే.శ్రీకాంత్ రెడ్డి, ఆఫిలియేషన్ డీన్, డా. పి.నటశేఖర్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా కె.వీర ప్రకాష్ తన పరిశోధన గ్రంథం సమర్పించడంలో సహకారం అందించిన కళాశాల యాజమాన్యానికి, ముఖ్యంగా డా. పి.నటశేఖర్, మిత్రులకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## వడ్డెర్లకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం

### జీఓ 92తో వడ్డెర్లకు భరోసా..
### సీఎం చంద్రబాబు చిత్రపటానికి
### పాలాభిషేకం చేసిన వడ్డెర సంఘం

అనంతపురం, మే 9 (స్ఫూర్తి పత్రిక) అనంతపురం నగరంలోని వడ్డెర సంఘం జిల్లా కార్యాలయంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, టీఎన్టీయసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. వడ్డెర్లకు ప్రభుత్వం ప్రకటించిన పలు సంక్షేమ నిర్ణయాలకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి వడ్డెర సంఘం అధ్యక్షుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దేవళ్ల మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కొండ క్వారీలలో వడ్డెర్లకు 33 శాతం పనులను కేటాయించడం, 50 శాతం రాయల్టీ రాయితీ కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. వడ్డెర్ల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా నిలుస్తోందని తెలిపారు. వడ్డెర్ల ఆరాధ్యదైవం వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా జీఓ ద్వారా ప్రకటించి గుర్తింపు తీసుకొచ్చిన పార్టీ టిడిపి అన్నారు. జీఓ 92 ద్వారా వడ్డెర్లకు మరింత భరోసా కల్పించిందని తెలిపారు. భవిష్యత్తులో వడ్డెర్లను విద్యాపరంగా ఉద్యోగాలను కేటాయించాలని, అదేవిధంగా ఉపాధి కోసం బోర్ వెల్స్,జెసిబి, హిటాచి, టిప్పర్లు, అనేక సాంకేతిక యంత్రాలలో 45 శాతం రాయితీ ఇచ్చే విధంగా, ఎస్టీ జాబితాలో చేర్చేందుకు నాయకులంతా సమిష్టిగా కృషి చేస్తున్నామని వెల్లడించారు. వడ్డెర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో చర్చలు కొనసాగిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో



వడ్డే సుధాకర్, వడ్డే వెంకటరాముడు, వడ్డే రవి, వడ్డే ఆదినారాయణ, వడ్డే బ్రహ్మయ్య, వడ్డే రాజు, బెల్దార్ ఆది, బాషా, నరేష్, ఉజ్జినప్ప, దస్తగిరి, తాటిచెర్ల ఆదినారాయణ, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పేటీఎంలో భారీ లేఆఫ్స్, 6300 మంది ఉద్యోగులను

### ఇంటికి సాగనంపుతున్న 97 కమ్యూనికేషన్, ఆర్థిక మాంద్య భయాలే కారణం

పేటీఎం సీఈవో విజయ్ శేఖర్ శర్మ ఇటీవల ఉద్యోగుల తొలగింపుల ద్వారా గణనీయమైన వ్యయ సామర్థ్యాలను సాధించాలనే కంపెనీ ప్రణాళికలపై సూచన చేశారు. నాల్గవ త్రైమాసికంలో కంపెనీ నికర నష్టం రూ. 550 కోట్లకు ప్రతిస్పందనగా ఈ వ్యూహాత్మక చర్య తీసుకోబడింది. తొలగింపుల యొక్క ప్రత్యేకతలు, ప్రభావితం చేయబడిన ఉద్యోగుల సంఖ్య, సమయంతో సహా, బహిర్గతం చేయనప్పటికీ, కంపెనీ యొక్క భవిష్యత్తు ప్రణాళికలు ఖర్చును ఆదా చేయడానికి, కోర్-బిజినెస్‌పై దృష్టి పెట్టడానికి దాని దృఢత్వాన్ని ప్రదర్శిస్తాయి. బిజినెస్ స్టాండర్డ్ నివేదిక ప్రకారం , -మాతృ సంస్థ %వాఅవ%97 కమ్యూనికేషన్ మొత్తం వర్క్‌ఫోర్స్‌లో 15-20 మందిని తొలగిస్తుంది. తొలగింపులు మొత్తం శ్రామిక శక్తి నుండి 5,000 నుండి 6,300 మంది ఉద్యోగులను తగ్గించగలవని నివేదిక పేర్కొంది. 23 సమయంలో కంపెనీకి దాదాపు 32,798 మంది సగటు ఉద్యోగులు పేరోల్‌లో ఉన్నారని పేర్కొంది. వీరిలో 29,503 మంది చురుకుగా నిమగ్నమై ఉన్నారు. ఈ ఉద్యోగుల సగటు జీతాలు రూ.7,87,000గా నమోదైందని నివేదిక మరింత హైలైట్ చేసింది. ఎయిర్ ఇండియా కొత్త సీఎఫ్ఓగా సంజయ్ శర్మ, అధికారికంగా ప్రకటించిన టాటా సన్స్, వచ్చే నెలలో రిటైర్మెంట్ అవుతున్న వినోద్ హేజ్మాదీ24లో ఉద్యోగుల వ్యయం రూ. 10,60,000కు పెరిగిందని, వ్యయం ఏడాది ప్రాతిపదికన 34% పెరిగి రూ.3,124 కోట్లకు చేరుకుందని నివేదిక పేర్కొంది. పేటీఎం సీఈవో విజయ్ శేఖర్ శర్మ ఇటీవల ఉద్యోగుల తొలగింపులను అమలు చేయడం ద్వారా ఏటా రూ.400-500 కోట్లను ఆదా చేసేందుకు కంపెనీ ప్రణాళికను ప్రకటించారు. టెక్నాలజీ, మర్చంట్ సేల్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి రంగాలలో పెట్టుబడులు పెట్టడం వల్ల ఇటీవలి సంవత్సరాలలో ఉద్యోగుల ఖర్చులు పెరిగాయని తెలిపింది. ఈ నేపథ్యంలో %ఖుఏ% భవిష్యత్తులో ఉద్యోగుల తొలగింపులను ప్రకటించి, నిర్ణయం వల్ల ప్రభావితమయ్యే ఉద్యోగుల సంఖ్యను తెలియజేస్తుందని భావిస్తున్నారు.

# జీసీసీ బాస్‌లకు గిరాకీ

**రూ.6 కోట్ల జీతమైనా ఇస్తాం**


**ముందుకొస్తున్న బహుళజాతి సంస్థలు**

**దేశంలో ఏఐ, ఎంఎల్, ఇతరత్రా టెక్నాలజీల్లో ప్రావీణ్యానికి పెద్దపీట**



విదేశాల్లోని భారతీయ అనుభవజ్ఞులనూ రప్పించేందుకు ముమ్మర ప్రయత్నాలు దేశంలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ) అధిపతులకు గిరాకీ భలేగా నడుస్తున్నది. ప్రధాన బహుళజాతి సంస్థలు.. తమ జీసీసీ సెంటర్లలో బాస్‌లుగా పనిచేసేవారికి భారీ ఎత్తున జీతాలిచ్చేందుకు సై అంటున్నాయి మరి. ఏటా ఏకంగా రూ.3 కోట్ల నుంచి 6 కోట్లదాకైనా ఇచ్చేందుకు వెనుకాడటం లేదిప్పుడు. పరిశ్రమ వర్గాల వివరాల ప్రకారం జీసీసీల్లో అత్యున్నత స్థాయిల్లో పనిచేసేందుకు అనుభవమున్నవారు కరువయ్యారు. ఇక భారత్‌లో జీసీసీ కార్యకలాపాలకున్న డిమాండ్ ఏ స్థాయిలో ఉన్నదో తెలిసిందే. దీంతో టాప్ ప్లేస్‌కు ఎంతైనా వెచ్చించేందుకు యాజమాన్యాలు సిద్ధపడుతున్నాయి. గత రెండేండ్లుగా..గత రెండేండ్ల నుంచి దేశంలో చాలావరకు జీసీసీలు వ్యూహాత్మకంగా విస్తరణ బాట పడుతున్నాయి. అయితే సరైన నాయకత్వ లోపం వీటికి ప్రధాన అడ్డంకిగా మారుతున్నది. ప్రస్తుత పోటీ మార్కెట్‌లో ఈ పరిణామం.. మొదటికే మోసం తెస్తుందేమోనన్న భయంతో టాలెంట్‌ను ఒడిసి పట్టుకునేందుకు జీతాలను క్రమేణా పెంచుతూపోతున్నాయి. చివరకు కొన్ని జీసీసీల్లో ఎండీలకు ఏటా రూ.8 కోట్లపైనే ఇస్తుండటం గమనార్హం. ఈ మేరకు ఉద్యోగుల అన్వేషణ సంస్థ ఫెనో చెప్తున్నది. కొన్ని సంస్థలైతే ఈ రంగంలో సీనియర్లకు పూర్తి స్వేచ్ఛనూ ఇస్తున్నాయన్నది. వారికి సకల సౌకర్యాలు కల్పిస్తూ నాయకత్వ లోపాలను అధిగమిస్తున్నాయని అంటున్నది. నాలుగేండ్ల క్రితం ప్రముఖ జీసీసీల్లో ఏటా రూ.4 కోట్ల వేతనం తీసుకున్న ఉద్యోగులు.. ఇప్పుడు రూ.8 కోట్ల వేతనం తీసుకుంటున్నారని, బ్యాంకింగ్, ఆర్థిక రంగాలతో ముడిపడి ఉన్న జీసీసీల్లో ఉద్యోగులు 20వేలకుపైగానే ఉన్నారని, వీటి యాజమాన్యాలు తమ జీసీసీ బాస్‌లకు రూ.8 కోట్లకుపైగా వార్షిక వేతనం ఇస్తున్నాయని ఇండస్ట్రీ వర్గాలూ పేర్కొంటున్నాయి. దేశంలోని భారీ జీసీసీల్లో 16-18 శాతం యాజమాన్యాలు తమ జీసీసీ అధిపతులకు ఏటా రూ.3 నుంచి 6 కోట్ల జీతాన్నైనా ఇచ్చేందుకు సిద్ధపడుతున్నాయి. రెండేండ్ల కిందటిదాకా ఇందులో 10 శాతం కన్నా తక్కువే వేతనాలుగా వచ్చేవి. గత 3-4 ఏండ్లలో కొన్ని ప్రధాన జీసీసీల్లో వేతన ప్యాకేజీలైతే రెట్టింపై రూ.8.5 కోట్లకు పెరిగాయి. కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), ఇతరత్రా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల్లో నైపుణ్యం ఉన్నవారిని వరిస్తున్న అధిక వేతనాలు. ప్రతిభావంతులు, నైపు ణ్యం కలిగిన అనుభవజ్ఞుల కొరత దృష్ట్యా విదేశాల్లో ఉన్న భారతీయులకూ దేశంలో పెరుగుతున్న ఆఫర్లుదేశంలోని జీసీసీల్లో 16 లక్షల మంది ఉద్యోగులుంటే.. దాదాపు 75 కంపెనీల్లోనే 11 లక్షల మంది పనిచేస్తున్నారు. వచ్చే రెండేండ్లకుపైగా కాలంలో దేశంలోని దాదాపు 1,800 జీసీసీలు సుమారు 5వేల ఉన్నతస్థాయి ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అమెజాన్, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అగ్రశ్రేణి సంస్థలు ఏఐలో నైపుణ్యం ఉన్నవారికి అధిక ప్రాధాన్యతనిస్తున్నాయి. ప్రతిభ కలిగిన ఉద్యోగుల వేతనాల పెంపుపైనే దృష్టి సారిస్తున్న ప్రధాన జీసీసీలు. అమెరికా, ఐరోపా దేశాల్లో పనిచేస్తున్న భారతీయ నిపుణులను అధిక వేతనం ఇచ్చిమరీ స్వదేశానికి తీసుకొస్తున్న జీసీసీ యాజమాన్యాలు. ఏఐ, ఎంఎల్ విభాగాల్లో మారుతున్న టెక్నాలజీ నైపుణ్యాలకు అనుగుణంగా ప్రతిభావంతులు, అనుభవజ్ఞుల అవసరం ఉంటున్నది. వారిని ఎలాగైనా అందిపుచ్చుకోవడమే ఇప్పుడు దేశీయ జీసీసీల అత్యంత ప్రాధాన్యతాంశం. అందుకే పెద్ద మొత్తాల్లో జీతాలనిచ్చేందుకూ వెనుకాడటం లేదు. చివరకు విదేశాల్లో ఉన్న భారతీయ నిపుణులనూ ఇక్కడకు రప్పిస్తున్నాయి. మీనాక్షి థాకర్, ట్రాన్సెర్చ్ ఇండియా భాగస్వామిభారత్‌లోని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లలో సీనియర్ ఉద్యోగుల జీతాలు పెరుగుతున్నాయి. జీసీసీల విస్తరణ దృష్ట్యా నైపుణ్యం కలిగినవారికి డిమాండ్ ఏర్పడింది. కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ వంటి అంశాల్లో ఎదురయ్యే సంక్లిష్ట పరిస్థితులను అధిగమించేందుకు అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణుల అన్వేషణ ఇప్పుడు పెద్ద ఎత్తున జరుగుతున్నది.

# 23 వేల స్థాయికి నిఫ్టీ



ముంబై, మే 24: రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న స్టాక్ మార్కెట్లకు బ్రేక్ పడింది. ఎఫ్ఎంసీజీ, ఐటీ, హెల్త్‌కేర్ రంగ సూచీల్లో ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో ప్రారంభంలో భారీగా లాభపడిన సూచీలు చివర్లో నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు బలహీనంగా ట్రేడవడం సెంటిమెంట్‌ను నీరుగార్చింది. చమురు ధరలు నిలకడగా ఉండటంతో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులు కుమ్మరించడంతో భారీ నష్టాలను నియంత్రించగలిగాయి. ఇంట్రాడేలో 200 పాయింట్లకు పైగా ర్యాలీ జరిపిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి 7.65 పాయింట్లు కోల్పోయి 75,410.39 వద్ద ముగిసింది. మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ తొలిసారిగా 23 వేల పాయింట్లను అధిగమించింది. ఒక దశలో 58.75 పాయింట్లు అందుకొని 23,026.40 రికార్డు స్థాయికి చేరుకున్న సూచీ చివరకు స్వల్పంగా 10.55 పాయింట్లు నష్టపోయి 22,957.10 వద్ద ముగిసింది. ఈవారంలో బీఎస్ఈ సెన్సెక్స్ 1,404.45 పాయింట్లు లేదా 1.89 శాతం, ఎన్ఎస్ఈ నిఫ్టీ 455.10 పాయింట్లు లేదా 2 శాతం బలపడ్డాయి. దీంతో బీఎస్ఈలో లిస్టైన కంపెనీల విలువ రూ.4,19,99,274.85 కోట్లు(5.05 ట్రిలియన్ డాలర్లు), ఎన్ఎస్ఈలో లిస్టైన సంస్థల విలువ రూ.416 లక్షల కోట్లు(5.01 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది. టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటీసీ షేర్లు నష్టపోయాయి. మరోవైపు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, లార్సెన్ అండ్ టుబ్రో, ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లకు మద్దతు లభించింది. అదానీ పోర్ట్స్ ఇన్‌విప్రో అవుట్‌గౌతమ్ అదానీ గ్రూపునకు చెందిన అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకానమిక్ జోన్(ఏపీసెజ్)..బీఎస్ఈ బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెన్సెక్స్‌లోకి అడుగుపెట్టబోతున్నది. వచ్చే నెల 24 నుంచి దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన విప్రో స్థానాన్ని ఏపీసెజ్ భర్తీచేయనున్నది. అలాగే టాటా గ్రూపునకు చెందిన ట్రెంట్ లిమిటెడ్ సెన్సెక్స్ 50లోకి ప్రవేశించింది. ఈ ఇండెక్స్ నుంచి దివీస్ ల్యాబ్ వైదొలిగింది.

## జీవిత కాలం పెన్షన్ కోసం ఎల్ఐసీ 'సరళ్ పెన్షన్'.. ఇవీ డిటైల్స్..!

ఇప్పుడు రోజురోజుకు పెరిగిపోతున్న ఖర్చులు.. కుటుంబ అవసరాలు ప్రతి ఒక్కరినీ ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రత్యేకించి రిటైర్మెంట్ దగ్గర్లో ఉన్న వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంటుంది. ఒకేసారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వచ్చినా.. తర్వాత ప్రతి నెలా కుటుంబ ఖర్చులు ఎలా అన్న విషయమై మదన పడుతున్నారు. ఇటువంటి వారిని ఇన్వెస్ట్‌మెంట్ వైపు ప్రోత్సహించి నెలవారీగా ఆదాయం అందించే పలు పథకాలు పాపులర్ అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ రంగ బీమా సంస్థ.. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ).. కొత్త పెన్షన్ స్కీం 'సరళ్ పెన్షన్' తీసుకొచ్చింది. పాలసీదారుడు ఒకేసారి ఎక్కువ మొత్తం ప్రీమియం చెల్లింపుతో పెన్షన్ పొందొచ్చు. ఈ పాలసీలో రెండు ఆప్షన్లు ఉన్నాయి. ఎల్ఐసీ సరళ్ పెన్షన్ కింద పాలసీదారుడు జీవితాంతం పెన్షన్ పొందడం ఒక ఆప్షన్ అయితే, పాలసీదారు మరణించిన తర్వాత 100 శాతం రిటర్న్‌తో ఉమ్మడి జీవిత వార్షికాదాయం పొందే ఆప్షన్. తొలి ఆప్షన్ ప్రకారం పాలసీదారు జీవించి ఉన్నంత వరకూ యాన్యుటీ చెల్లింపులు వాయిదాల వారీగా చెల్లిస్తారు. వ్యక్తి మరణిస్తే యాన్యుటీ చెల్లింపులు నిలిచిపోయి.. నామినీకి 100 శాతం మొత్తం చెల్లిస్తుంది ఎల్ఐసీ. రెండో ఆప్షన్ ప్రకారం పాలసీదారు, ఆ వ్యక్తి జీవిత భాగస్వామి జీవించి ఉన్నంత కాలం యాన్యుటీ బ్యాలెన్స్ చెల్లిస్తారు. జాయింట్ లైఫ్ యాన్యుటీ మాత్రం జీవిత భాగస్వామితో మాత్రమే తీసుకోవాలి. ఇక ఎల్ఐసీ సరళ్ పెన్షన్ పాలసీ కొనుగోలుకు40 ఏండ్లు కనీస వయస్సు, 80 ఏండ్లు గరిష్ట వయస్సుగా నిర్ణయించింది. ఈ బీమా పథకం కింద చెల్లించే యాన్యుటీని నెలవారీ, త్రైమాసికం, వార్షిక ప్రాతిపదికన చెల్లించేలా ఆప్షన్ ఎంచుకోవచ్చు. పాలసీ ప్రారంభ సమయంలోనే ఎల్ఐసీ తన పాలసీ డాక్యుమెంట్‌తోపాటు యాన్యుటీ రేట్ల హామీ ఇస్తుంది. తదనుగుణంగా పాలసీదారుకు జీవిత కాలం అంతా యాన్యుటీ వాయిదాలు చెల్లిస్తుంది. ఉదాహరణకు 60 ఏండ్ల వయస్సు గల వ్యక్తి రూ.10 లక్షల పెట్టుబడితో వార్షిక యాన్యుటీ ఆప్షన్ ఎంచుకుంటే ఏటా రూ.58,950 యాన్యుటీ వస్తుంది. ఈ స్కీం పూర్తి వివరాలను ఎల్ఐసీ అధికారిక వెబ్ సైట్ ద్వారా గానీ, స్థానిక ఎల్ఐసీ ఆఫీస్ ద్వారా గానీ పొందొచ్చు.

## జనరేటివ్ ఐటీ ఎఫెక్ట్ తో లేఆఫ్స్ ఇన్ఫీ సీఈఓ ఏమన్నారంటే





టెక్నాలజీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం రోజురోజుకు పెరుగుతున్న వేళ ప్రముఖ సాఫ్ట్ వేర్ దిగ్గజం ఇన్ఫోసిస్ సీఈఓ సలీల్ పరేఖ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనరేటివ్ ఏఐ వల్ల తమ సంస్థలో ఉద్యోగాలు తగ్గించబోమని ఓ ఆంగ్ల టీవీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తేల్చి చెప్పారు. ఆర్థిక మాంద్యానికి తోడు జనరేటివ్ ఏఐ ప్రభావంతో టెక్, సాఫ్ట్ వేర్ కంపెనీల్లో లేఆఫ్స్ భయంతో ఐటీ రంగ ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో ఇన్ఫీ సీఈఓ సలీల్ పరేఖ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. తమ వంటి పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీలకు జనరేటివ్ ఏఐ వంటి టెక్నాలజీ కలిసి వస్తుందని సలీల్ పరేఖ్ చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తరిస్తున్న నేపథ్యంలో ఉద్యోగులను తొలగిస్తున్నారా? అన్న ప్రశ్నపై ఆయన స్పందిస్తూ.. తాము అలా చేయడం లేదన్నారు. సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీలో ఇతర కంపెనీలు ఆ పని చేస్తున్నాయని, ఆ విధానం సరి కాదని తాము స్పష్టంగా చెప్పాం అని అన్నారు.

## సింగపూర్‌లో మళ్లీ కొవిడ్ వేవ్.. వారంలోనే 26వేల మందికి వైరస్!



సింగపూర్‌లో కొవిడ్-19 కొత్త వేవ్ కోరలు చాచింది. వారం రోజుల్లోనే 26 వేల మంది వైరస్ బారిన పడ్డారు. ఈ నెల 5 నుంచి 11వ తేదీ మధ్య 25,900 కొత్త కేసులు నమోదైనట్టు వైద్యారోగ్యమంత్రి కుంగ్ తెలిపారు. ప్రజలు మళ్లీ మాస్కులు ధరించాలని, కేపీ.2 వేరియంట్ వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దవాఖానలు పడకల సామర్థ్యాన్ని మెరు

## సాఫ్ట్‌వేర్‌లో ఏఐ నిపుణులకు ఫుల్ డిమాండ్..



రోజురోజుకు టెక్నాలజీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వేగంగా పెరుగుతున్నది. దీంతో సాఫ్ట్ వేర్ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులు కూడా ఈ టెక్నాలజీని నేర్చుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, మెటా వంటి గ్లోబల్ టెక్, సాఫ్ట్ వేర్ కంపెనీలు సైతం కృత్రిమ మేధ (ఏఐ) నైపుణ్యం గల ఇంజినీర్లను తీసుకోవడానికే ఆసక్తి చూపుతున్నాయి. ఈ టెక్నాలజీలో ప్రావీణ్యం గల వారికి అధిక వేతనాలు చెల్లిస్తున్నాయి. సాధారణ ఇంజినీర్ల కంటే ఏఐ నిపుణులకు 50 శాతం అధిక వేతనం చెల్లిస్తున్నాయని ఐటీ ఉద్యోగుల వేతనాలను ఎప్పటికప్పుడు విశ్లేషించే ప్లాట్ ఫామ్ 'లెవెల్స్.ఎఫ్‌వైఐ' తాజాగా విడుదల చేసిన నివేదికలో తేలింది. గత నెలాఖరు నాటికి అమెరికాలో ఏఐ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ల వేతనం సరాసరి మూడు లక్షల డాలర్లు. అంటే మన కరెన్సీలో రూ.2,49,31,650 అన్న మాట. సాధారణ ఇంజినీర్లతో పోలిస్తే ఏఐ ఇంజినీర్లు లక్ష డాలర్ల అధిక వేతనం అందుకుంటున్నారని ఈ నివేదిక వెల్లడించింది. రెండేండ్ల క్రితం అంటే 2022లో ఏఐ నిపుణులు, సాధారణ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ల మధ్య వేతనంలో వ్యత్యాసం 30 శాతం ఉంటే, ఇప్పుడది 50 శాతానికి చేరుకున్నది. గుపరుచుకోవాలన్నారు. వచ్చే రెండు నుంచి నాలుగు వారాల్లో కొవిడ్ కేసులు గరిష్ఠస్థాయిలో పెరుగుతాయని, జూన్ మధ్య వరకు కేసులు అత్యధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నట్టు వెల్లడించారు. ఏప్రిల్ చివరివారంలో 13,700 కేసులు నమోదైనట్టు వివరించారు.

## ఎన్నికల్లో వేసే సిరా గుర్తు ఎందుకు అంత తొందరగా పోదు అసలు బ్లూ ఇంక్ వెనుక ఉన్న హిస్టరీ ఏంటి?



ఎన్నికలు అంటే గుర్తొచ్చేది సిరా గుర్తు! చూపుడు వేలిపై వేసే ఈ సిరా గుర్తు మనం ఓటు వేశామో లేదో చెబుతుంది.. అలాగే దొంగ ఓట్లు పడకుండా అడ్డుకుంటుంది. చేతి వేలిపై వేసిన బ్లూ ఇంక్ తొందరగా చెరిగిపోదు కాబట్టి ఎన్నికల అధికారులు దశాబ్దాలుగా దీన్ని ఓటింగ్‌లో వినియోగిస్తున్నారు. మరి ఇంత ప్రత్యేకమైన ఇంక్ ఎవరికైనా అందుబాటులో ఉంటుందా? దీని మరక అంత తొందరగా పోదు? దీన్ని ఎవరు తయారు చేస్తారు? అసలు ఈ చెరిగిపోని సిరా వెనుక ఉన్న కథ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**ఈ బ్లూ ఇంక్‌ను ఎప్పుడు తీసుకొచ్చారు?**

దేశంలో తొలిసారి ఎన్నికలు నిర్వహించిన సమయంలో ఎన్నికల సంఘం చాలా సమస్యలు ఎదుర్కొంది. వాటిలో ముఖ్యమైనది దొంగ ఓట్లు. ఒకసారి ఓటు వేసిన వాళ్లు మళ్లీ మళ్లీ వస్తుండటంతో వావటిని ఎలా అడ్డుకోవాలో తెలియక ఎన్నికల అధికారులు తలలు పట్టుకున్నారు. ఆ తర్వాత సుదీర్ఘ మేదో మథనం తర్వాత చేతి వేలిపై చెరిగిపోని సిరా గుర్తు వేయాలనే ఆలోచన వచ్చింది. అదే బ్లూ ఇంక్ పద్ధతి. దొంగ ఓట్లకు చెక్ పెట్టేందుకు తీసుకొచ్చిన ఈ బ్లూ ఇంక్ పద్ధతిని దశాబ్దాలుగా ఎలక్షన్ కమిషన్ అమలు చేస్తున్నది. 1962 ఎన్నికల్లో తొలిసారిగా ఈ చెరగని సిరాను ఉపయోగించారు. సుకుమార్ సేన్ కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారిగా ఉన్నప్పుడు దీన్ని తీసుకొచ్చారు. అప్పట్నుంచి ప్రతి ఎన్నికల్లోనూ ఈ సిరాను వాడుతున్నారు. 2019 ఎన్నికల సమయంలో రూ.33 కోట్ల ఖర్చుతో 26 లక్షల వయల్స్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఉపయోగించింది. అయితే ఈసారి 26.55 లక్షల వయల్స్‌ను ఆర్డర్ చేసింది. దీనికోసం రూ.55 కోట్ల వరకు ఖర్చు చేసింది. ఎన్నికల సంఘం ఆర్డర్ చేసిన వయల్స్ ఒక్కో దాంట్లో 10 మిల్లీ లీటర్ల సిరా ఉంటుంది. ఒక్క సీసాతో దాదాపు 700 మంది ఓటర్ల వేళ్లపై సిరా గుర్తు వేయవచ్చు.

**ఎవరు తయారు చేస్తారు?**

ఓటు వేసిన వారి చూపుడు వేలిపై రాసే ఈ స్పెషల్ ఇంక్‌ను భారత ఎన్నికల సంఘం మాత్రమే తయారు చేయిస్తుంది. మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిష్ లిమిటెడ్ అనే సంస్థ ఒక్కటే ఈ ఇండెలబుల్ ఇంక్‌ను తయారు చేస్తుంది. దీని తయారీ ఫార్ములా చాలా రహస్యంగా ఉంచుతారు. ఎంపీవీఎల్ డైరెక్టర్లకు కూడా ఈ ఫార్ములా తెలియదు. కేవలం సంస్థలో పనిచేసే ఇద్దరు కెమిస్ట్‌లకు మాత్రమే ఈ ఇంక్ తయారీ విధానం తెలుసు. రిటైర్మెంట్ లేదా అనుకోని కారణాలు ఏర్పడినప్పుడు మాత్రమే.. నమ్మకస్తులైన తర్వాతి ఉద్యోగులకు ఈ ఫార్ములాను బదిలీ చేస్తారు.


**సిరా గుర్తు తొందరగా ఎందుకు చెరిగిపోదు!**

ఈ సిరా తయారీకి సిల్వర్ నైట్రేట్ రసాయనాన్ని ఉపయోగిస్తారు. సిల్వర్ నైట్రేట్ ఈ సిరాను ప్రకృతిలో ఫొటోసెన్సిటివ్‌గా చేస్తుంది. దీని కారణంగా సూర్యరశ్మి తాకినప్పుడు ఈ సిరా ముదురు రంగులోకి మాత్రమే మారుతుంది. ఈ సిరా వేలిపై పూసినప్పుడు గోధుమ రంగులో ఉంటుంది. ఆ తర్వాత కొంత సమయానికి ముదురు ఊదా రంగులోకి.. ఆపై నల్లగా మారుతుంది. కాగా, ఈ సిరాలో వాడే సిల్వర్ నైట్రేట్.. మన శరీరంలోని ఉప్పుతో కలిసినప్పుడు అది సిల్వర్ క్లోరైడ్‌గా తయారవుతుంది. ఇది చర్మానికి అతుక్కుని ఉంటుంది. నీరు లేదా ఇతర రసాయనాల ద్వారా తొలగించలేకుండా తయారవుతుంది. చర్మ కణాలు పాతబడి.. మృతకణాలు ఒక్కొక్కటిగా రాలిపోయినప్పుడు మాత్రమే ఈ సిరా గుర్తు క్రమంగా అదృశ్యమవుతుంది.

**25 దేశాలకు మన దగ్గరి నుంచే !**

ఎన్నికల్లో ఉపయోగించే ఈ సిరాను కేవలం భారత్‌లో మాత్రమే కాకుండా ప్రపంచంలోని అనేక దేశాలు కూడా వాడుతున్నాయి. కెనడా, ఘనా, నైజీరియా, మంగోలియా, మలేసియా, నేపాల్, దక్షిణాఫ్రికా సహా 25కి పైగా దేశాలు మన సిరాను దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ విషయాన్ని ఎంపీవీఎల్ కంపెనీ ఎండీ ఇర్ఫాన్ వెల్లడించారు.

## ఉక్రెయిన్ సరిహద్దులపై విరుచుకుపడుతున్న రష్యా



ఉక్రెయిన్ ఈశాన్యంలో ఉన్న ఖర్కీవ్ ప్రాంతంపై రష్యా తీవ్రస్థాయిలో దాడులు చేస్తోంది. శుక్రవారం జరిగిన దాడుల్లో రైలు పట్టాలు, రైల్వే ఆస్తులు దెబ్బతిన్నాయి. దీంతో ఆ ప్రాంతంలోని చిన్నారులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రష్యా దాడుల్లో భవనాలు కూడా దెబ్బతిన్నట్లు చెప్పారు. ఈ నెల 10 నుంచి ఖర్కీవ్ ప్రాంతంపై రష్యా విరుచుకుపడుతోంది. నాటి నుంచి 11 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వచ్చే 60 రోజుల్లో అనాథలు, ఒంటరి పిల్లలను తప్పనిసరిగా అక్కడి నుంచి తరలించాలని ప్రాంతీయ గవర్నర్ ఒలెహ్ సినేహుబో వివరించారు. ఇదే సమయంలో ఉక్రెయిన్‌లోని ఇతర ప్రాంతాల్లోనూ రష్యా దళాలు దాడులు చేస్తున్నాయి. ఇవన్నీ ఒక వ్యూహం ప్రకారం సమన్వయంతో సాగుతున్నట్లు విశ్లేషిస్తున్నారు. రెండేళ్లుగా సాగుతున్న యుద్ధంతో కుదేలైన ఉక్రెయిన్‌కు ఇది శరాఘాతంగా మారింది. ఇప్పటికే ఇబ్బందుల్లో ఉన్న ఉక్రెయిన్ సైన్యానికి తాజాగా రైల్వే నెట్‌వర్క్ ధ్వంసంతో మరిన్ని కష్టాలు వచ్చిపడ్డాయి. రష్యా దాడులను ఎదుర్కోవడానికి అవసరమైన గగనతల రక్షణ వ్యవస్థలు పశ్చిమ దేశాల నుంచి అందకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. రష్యా భూభాగాన్ని లక్ష్యంగా చేసుకోగల దీర్ఘశ్రేణి అస్త్రాలను ఇవ్వడానికి ఆ దేశాలు ఇష్టపడటంలేదు. దీంతో ఉక్రెయిన్ సరిహద్దులపై పుతిన్ సేన విరుచుకుపడుతోంది. ఈ ఆయుధాల లోటే ఖర్కీవ్‌పై దాడులకు కారణమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. గురువారం రష్యా క్షిపణి ఒకటి ఒక ప్రింటింగ్ కంపెనీపై పడిందని, ఫలితంగా 50వేల పుస్తకాలు దగ్ధమయ్యాయని ఆయన చెప్పారు.

## ఈపీఎఫ్ సొమ్మును ఎలా పొందాలి.. ఉద్యోగం వీడినవారు ఏం చేయాలి



ఎంప్లాయిూ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) అనేది ఓ ప్రభుత్వ పథకం. రిటైర్మెంట్ తర్వాత వేతన జీవులకు సామాజిక భద్రత కల్పించడం కోసం ఉద్దేశించినది. ఉద్యోగాలు మారుతున్నప్పుడు.. ప్రస్తుత సంస్థ నుంచి కొత్త సంస్థకు మన ఈపీఎఫ్‌ను బదిలీ కూడా చేసుకోవచ్చు. అయితే ఉద్యోగం వీడిన తర్వాత మీ ఈపీఎఫ్‌ను విత్‌డ్రా చేసుకోవాలనుకుంటే తప్పక రెండు నెలలు వేచి ఉండాల్సిందే. కాగా, నిబంధనల ప్రకారం ఈ సమయంలో నెల రోజులపాటు నిరుద్యోగులుగా ఉంటే వారి ఈపీఎఫ్ సొమ్ములో 75 శాతం, రెండు నెలలు ఉద్యోగం దొరక్కపోతే మిగతా ఆ 25 శాతం సొమ్మునూ ఉపసంహరించుకోవచ్చు. ఇక ఈపీఎఫ్ విత్‌డ్రాయల్స్.. మీ ఉద్యోగ కాలం, ఇతరత్రా ఆదాయ వనరుల ఆధారంగా వర్తించే పన్నులకు లోబడి ఉంటాయి. ఐదేండ్లు కాకముందే మీ పీఎఫ్ ఖాతా నుంచి సొమ్మును తీసుకోవాలనుకుంటే పన్నులు వర్తిస్తాయి. అలా కాకుండా ఫామ్ 31 ద్వారా మీ పాత సంస్థ నుంచి కొత్త సంస్థలోకి ఈపీఎఫ్ ఖాతాను బదిలీ చేసుకుంటే కొంత కాలం తర్వాత సీనియారిటీ పెరిగి పన్నుల నుంచి తప్పించుకోవచ్చు. మీ ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా వివరాలతో మీ యూనివర్సల్ అకౌంట్ నెంబర్ (యూఏఎన్)ను జత చేసుకుంటే ఆన్‌లైన్ విత్‌డ్రాయల్స్ సులభతరంగా ఉంటాయి. ఆన్‌లైన్‌లో మీ ఈపీఎఫ్ ఉపసంహరణ ఇలా..తొలుత యూఏఎన్, పాస్‌వర్డ్‌ను ఉపయోగించి మీ యూఏఎన్ మెంబర్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వండి. 'ఆన్‌లైన్ సర్వీసెస్' ట్యాబ్‌పై క్లిక్ చేసి, మీకు అవసరమైన ఈపీఎఫ్ అడ్వాన్స్ విత్‌డ్రాయల్ ఫామ్‌ను పొందడానికి డ్రాప్-డౌన్ మెనూ నుంచి 'క్లెయిమ్ (ఫామ్-31, 19, 10సీ, 10డీ)' ఎంచుకోండి. స్క్రీన్‌పై మీ సభ్యత్వ వివరాలు కనిపిస్తాయి. ఆ తర్వాత మీ బ్యాంక్ ఖాతా నెంబర్‌లోని చివరి 4 నెంబర్లను ఎంటర్ చేసి, 'వెరిఫై'పై క్లిక్ చేయండి. ఆపై మరింత ముందుకెళ్లేందుకు 'యెస్'పై క్లిక్ చేయండి. 'ఆన్‌లైన్ క్లెయిమ్ కోసం ప్రొసీడ్' ఆప్షన్‌పై క్లిక్ చేయండి. కొద్దిమేరకే నిధుల్ని తీసుకోవాలనుకుంటే 'పీఎఫ్ అడ్వాన్స్ (ఫామ్ 31)'ను ఎంచుకోండి. ఓ కొత్త ఫామ్ తెరుచుకుంటుంది. అందులో మీ అవసరాన్ని తెలియజేయాలి. సర్టిఫికేషన్‌పై టిక్ చేసి, మీ దరఖాస్తును సమర్పించాలి. ఈ సందర్భంగా మీరు నింపిన ఈపీఎఫ్ క్లెయిమ్ ఫామ్‌లో వివరాలకు అనుగుణమైన ధ్రువపత్రాలను జత చేయాల్సి రావచ్చు. ఒక్కసారి మీ విత్‌డ్రాయల్ విజ్ఞప్తి ఆమోదం పొందితే, మీ ఈపీఎఫ్ ఖాతా నుంచి నగదు మీరు సూచించిన బ్యాంక్ ఖాతాలో 15-30 రోజుల్లో జమవుతుంది. ఈ మేరకు మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు ఎస్ఎంఎస్ వస్తుంది.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com